# G20 Sherpa, Shri Piyush Goyal holds Special Briefing from Rome

October 30, 2021

## రోమ్ నుంచి ప్రత్యేక వివరణ సమావేశాన్ని నిర్వహించిన జీ20 షెర్పా శ్రీ పియూష్ గోయల్

అక్టోబర్ 30, 2021

**జీ20 సదస్సు నేపథ్యంలో, ప్రపంచ సమస్యలపై భారత్ యొక్క నాయకత్వం అలాగే విస్తృత స్థాయి సమస్యలపై తన దృక్పథానికి బలమైన మద్దతు లభిస్తోంది – శ్రీ పియూష్ గోయల్**

**జీ20 సదస్సులో నేతల ద్వారా ఆమోదించబడే రోమ్ తీర్మానాన్ని ఖరారు చేయడం అనేది ప్రస్తుతం జరుగుతున్న షెర్పాల సమావేశం యొక్క ఎజెండా – శ్రీ గోయల్**

**టెస్టింగ్ ఇంకా వ్యాక్సిన్ సర్టిఫికెట్‌లతో సహా ప్రయాణ డాక్యుమెంట్ల పరస్పర గుర్తింపు విషయంలో జీ20 నుంచి మద్దతు లభించడం సంతోషంగా ఉంది – శ్రీ గోయల్**

**సుస్థిరాభివృద్ధి ఇంకా ఆహార భద్రత కోసం, చిన్న మరియు సన్నకారు రైతుల ప్రయోజనాలను తప్పనిసరిగా పరిరక్షించాలని, స్థానిక ఆహార సంస్కృతులను కాపాడుకోవాలని భారత్ నొక్కిచెప్పింది. దీనివల్ల ఆహార భద్రతకు భరోసా లభిస్తుంది – శ్రీ పియూష్ గోయల్**

**సారూప్య, దీర్ఘకాలిక, రాయితీతో కూడిన క్లైమేట్ ఫైనాన్స్, చౌక మరియు సుస్థిర టెక్నాలజీకి ప్రాప్యత, ఇంకా స్థిరమైన జీవన శైలి అలాగే బాధ్యతాయుతమైన ఇంకా వినియోగ విధానాలను అవలంబించడానికి నిబద్ధత వంటి ప్రపంచ వాతావరణ చర్యలను ఉత్తేజపరిచేందుకు కీలకమైన సహాయకుల అవసరానికి భారత్ మద్దతిస్తోంది – శ్రీ గోయల్**

**కోవిడ్ తదనంతర ఆర్థిక రికవరీకి ముందస్తుగానే ఎలాంటి మద్దతు ఉపసంహరణ జరగబోదని అలాగే అత్యంత బలహీన వర్గాలకు అవసరమైన సహాయం అందించబడుతుందని భారత్ హామీనిస్తోంది – శ్రీ గోయల్**

**2021 చివరి వరకు రుణాల తిరిగి చెల్లింపు నిలిపివేత చర్యను పొడిగించేందుకు జీ20 అంగీకరించింది, తద్వారా ప్రపంచవ్యాప్తంగా సహాయం అవసరమైన పేద దేశాలకు కొంత ఊరట లభిస్తుంది – శ్రీ పియూష్ గోయల్**

**రోమ్‌లో అక్టోబర్ 30-31 తేదీల్లో జరగనున్న రాబోయే 16వ జీ20 సదస్సులో ప్రధాని మోదీ పాల్గొనడానికి సంబంధించి తాజా పరిణామాలను శ్రీ పియూష్ గోయల్ పంచుకున్నారు**

ప్రపంచ సమస్యలపై భారత్ నాయకత్వాన్ని జీ20 గుర్తించింది అలాగే రాబోయే సదస్సులో చర్చకు రానున్న అనేక సమస్యలపై భారత్ అభిప్రాయాలకు మద్దతిచ్చింది" అని ప్రస్తుతం జరుగుతున్న జీ20 షెర్పాల సమావేశం సమయంలో మీడియాకు ఇచ్చిన వివరణ సందర్భంగా శ్రీ పియూష్ గోయల్ తెలిపారు.

సదస్సులో నేతలు ఆమోదించే రోమ్ తీర్మానాన్ని ఖరారు చేయడమే ప్రస్తుతం జరుగుతున్న షెర్పాల సమావేశం యొక్క ఎజెండా అనే విషయాన్ని గుర్తించవచ్చు.

ప్రధాని మోదీని ఇటలీ ప్రధాని గౌరవనీయ శ్రీ మారియో డ్రాగి ఆహ్వానించడాన్ని గుర్తించవచ్చు, అలాగే ఈ రోజు ఉదయం ఆయన రోమ్‌కు చేరుకున్నారు. ప్రధాని మోదీకి ఇది 8వ జీ20 సదస్సు.

జీ20 సదస్సులో ప్రధాని పాల్గొనడానికి సంబంధించిన తుది సన్నాహాలను పర్యవేక్షించేందుకు శ్రీ పియూష్ గోయల్ గత 3 రోజులుగా రోమ్‌లోనే ఉన్నారు.

ఇటలీలో అక్టోబర్ 27-29 తేదీల్లో జరిగిన జీ20 షెర్పాల సమవేశంలో శ్రీ పియూష్ గోయల్ పాల్గొన్నారు. అలాగే అనేక జీ20 దేశాల సహచరులతో (యూకే, జర్మనీ, ఫ్రాన్స్, ఈయూ, ఇండోనేషియా మరియు సింగపూర్) ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు.

అంతర్జాతీయ సహకారానికి సంబంధించి ప్రధానమైన ప్రపంచ వేదికగా జీ20 ఆవిర్భవించిందని శ్రీ పియూష్ గోయల్ పేర్కొన్నారు. ప్రపంచ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 80%, ప్రపంచ వాణిజ్యంలో 75%, ప్రపంచ జనాభాలో 60% వాటాకు జీ20 కూటమి ప్రాతినిధ్యం వహిస్తోంది.

ఈ ఏడాది ఇటలీ జీ20కి అధ్యక్షత వహిస్తుండటాన్ని గమనించవచ్చు. ఈ సదస్సుకు "మహమ్మారి నుంచి రికవరీ మరియు ప్రపంచ ఆరోగ్య నైతిక నియమావళిని బలోపేతం చేయడం, ఆర్థిక రికవరీ ఇంకా తిరిగి పూర్వపు స్థాయికి చేర్చడం, వాతావరణ మార్పు మరియు ఇంధన పరివర్తన ఇంకా సుస్థిరాభివృద్ధి మరియు ఆహార భద్రత"పై ప్రధానంగా దృష్టి సారిస్తూ, 'ప్రజలు, భూగ్రహం, సుసంపన్నత' అనే థీమ్‌ను ఎంచుకున్నారు.

శ్రీ పియూష్ గోయల్ మీడియాతో మాట్లాడుతూ, ఇటలీ ఎంచుకున్న ప్రాధాన్యతా రంగాలకు భారత్ సంపూర్ణంగా మద్దతిచ్చినట్లు చెప్పారు. జీ20 సదస్సు నేతల ద్వారా ఆమోదించబడే రోమ్ తీర్మానాన్ని ఖరారు చేయడమే తాజాగా పూర్తయిన షెర్పాల సమావేశం యొక్క ఎజెండా అని ఆయన పేర్కొన్నారు.

విస్తృత స్థాయిలో కోవిడ్-19 ఇమ్యూనైజేషన్‌ను చేపట్టే విషయంలో భారత్ అనుసరిస్తున్న విధానం అనేది ప్రపంచ ప్రజల శ్రేయస్సు కోసమేనన్న విషయాన్ని జీ20 గుర్తించిందని మంత్రి చెప్పారు అలాగే టెస్టింగ్ ఇంకా వ్యాక్సిన్ సర్టిఫికెట్లతో సహా ప్రయాణ డాక్యుమెంట్ల పరస్పర గుర్తింపుపై తన సూచనలకు జీ20 సహచరుల నుంచి మద్దతు లభించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

సుస్థిరాభివృద్ధి మరియు ఆహార భద్రత అంశంపై, చిన్న ఇంకా సన్నకారు రైతుల ప్రయోజనాలను తప్పనిసరిగా పరిరక్షించేలా, అలాగే ఆహార భద్రతకు గణనీయంగా తోడ్పటును అందించే స్థానిక ఆహార సంస్కృతులను కాపాడుకోవడానికి వీలుగా పాలసీలు ఉండాలని భారత్ ఉద్ఘాటించినట్లు ఆయన తెలిపారు.

వాతావారణ మార్పు మరియు పర్యావరణంపై శ్రీ గోయల్ మాట్లాడుతూ, సారూప్య, దీర్ఘకాలిక, రాయితీతో కూడిన క్లైమేట్ ఫైనాన్స్, చౌక మరియు సుస్థిర టెక్నాలజీకి ప్రాప్యత, ఇంకా స్థిరమైన జీవన శైలి అలాగే బాధ్యతాయుతమైన వినియోగం మరియు ఉత్పత్తి విధానాలను అవలంబించడంతో సహా ప్రపంచ వాతావరణ చర్యలను ఉత్తేజపరిచేందుకు కీలకమైన సహాయకుల అవసరం గురించి భారత్ బలమైన వాదనను వినిపించిందని చెప్పారు.

కోవిడ్ తదనంతర ఆర్థిక రికవరీ అంశంపై ఆయన మాట్లాడుతూ, జీ20 కార్యాచరణ వర్కింగ్ గ్రూప్ సహాధ్యక్ష దేశంగా ముందస్తుగానే ఎలాంటి మద్దతు ఉపసంహారణ జరగబోదని అలాగే అత్యంత బలహీన వర్గాలకు అవసరమైన మద్దతు అందించబడుతుందని భారత్ భరోసానిస్తున్నట్లు చెప్పారు. 2021 చివరి వరకు రుణాల తిరిగి చెల్లింపు నిలిపివేత చర్యను పొడిగించేందుకు జీ20 అంగీకరించింది, తద్వారా ప్రపంచవ్యాప్తంగా సహాయం అవసరమైన పేద దేశాలకు కొంత ఊరట లభిస్తుంది.

పన్ను సంస్కరణల విషయానికొస్తే, లాభాల ఆవిర్భావానికి సంబంధించిన మూలం మరియు వాటిపై పన్ను విధించబడే అధికార పరిధి మధ్య అసమతుల్యతను పరిష్కరించాలని జీ20ని భారత్ కోరింది. దీనివల్ల బడా బహుళజాతి కంపెనీలు (ఎంఎన్‌సీలు) తాము కార్యకలాపాలు నిర్వహిస్తున్న దేశంలోనే వర్తించబడే కనీస కార్పొరేట్ పన్నును చెల్లించేలా ఇది నిర్ధారిస్తుందని శ్రీ గోయల్ వివరించారు.

చర్చల గురించి మరింతగా వివరిస్తూ, అవినీతిని అరికట్టే విషయాలపై శ్రీ గోయల్ మాట్లాడారు. అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్‌నకు సంబంధించి ఈ ఏడాది జీ20కి సహాధ్యక్షత వహిస్తున్న దేశంగా భారత్, అసెట్ రికవరీ, సమాచార మార్పిడి, చట్టాల అమలులో సహకారం, సాంకేతికత మరియు సర్గధామాలకు నిరాకరణకు సంబంధించి 5 ఆలోచనాంశాల దిశగా భారత్ తోడ్పాటును అందించిందని ఆయన పేర్కొన్నారు.

మహిళా సాధికారత, విద్య మరియు ఉపాధి అంశాలపై, వాణిజ్య మరియు పరిశ్రమలు, టెక్స్‌టైల్స్, వినియోగ వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ వ్యవహారాల మంత్రి మాట్లాడుతూ... మహిళా సాధికారతపై జీ20 యొక్క ప్రాధాన్యతకు భారత్ మద్దతిస్తోందని చెప్పారు. లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా తగిన నిబంధనలను చేర్చాలని భారత్ గట్టిగా వాదించిందని అలాగే 'ఇంటి నుంచి పనిచేసే ఏర్పాట్ల'పై జీ20 పాలసీ కార్యాచరణకు మద్దతిచ్చిందని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యంగా కోవిడ్-19 పర్యాటక రంగంపై చూపిన ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ రంగం రికవరీ ప్రాధాన్యతను భారత్ నొక్కిచెప్పిందని మంత్రి చెప్పారు. సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ మరియు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించుకోవడంపై జీ20 దృష్టి సారించడాన్ని భారత్ స్వాగతిస్తోందన్నారు.

సీమాంతర డేటా ప్రవాహాలతో 'విశ్వసనీయతో కూడిన 'స్వేచ్ఛాయుత డేటా ప్రవాహం' లక్ష్యాన్ని సమతుల్యం చేయాల్సిన అవసరాన్ని అలాగే అభివృద్ధి చెందుతున్న దేశాల అభివృద్ధి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని భారత్ తన వాదనను గట్టిగా వినిపించిందని మంత్రి చెప్పారు.

జీ20లో భారత్ వాదన అనేది అభివృద్ధి చెందుతున్న దేశాలన్నింటి వాదనలను ప్రతిబింబిస్తుందని మంత్రి ఉద్ఘాటించారు.

2020లో సౌదీ నాయకత్వానికి ప్రధాని మోదీ సూచనకు అనుగుణంగానే, గతేడాది కోవిడ్-19 పరిస్థితిపై అసాధారణ సదస్సును జీ20 నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు.

ఆఫ్ఘనిస్థాన్‌లో నెలకొన్న మానవ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు జీ20 ప్రభావాన్ని ప్రభావితం చేయడానికి ఇటలీ ఈ ఏడాది ఒక ప్రత్యేక సదస్సును నిర్వహించింది. ఐక్యరాజ్యసమితి (యూఎన్) చార్టర్ మరియు ఇతర సంబంధిత అంతర్జాతీయ సాధనాల్లో పొందుపరచబడిన సూత్రాల ప్రకారం, మానవ హక్కులు అలాగే ప్రాథమిక స్వేచ్ఛలు, ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్‌లోని మహిళలు, పిల్లలు, మైనారిటీలు ఇంకా పేద ప్రజల హక్కులకు గౌరవం ఇవ్వడంపై కూడా జీ20 దృష్టి పెట్టింది.

2022 డిసెంబర్ 1 నుంచి 2023 నవంబర్ 30 వరకు భారత్ జీ20 అధ్యక్షతను చేట్టనుందని అలాగే ఈ ఏడాది డిసెంబర్‌లో జీ20 త్రయం (గడిచిన, ప్రస్తుత, రాబోయే జీ20 అధ్యక్ష దేశాలు)లోకి అడుగుపెడుతుందని శ్రీ గోయల్ చెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు మరియు జీ20 ఫోరమ్‌లోని వర్ధమాన మార్కెట్ ఆర్థిక వ్యవస్థల సమస్యలు ఇంకా ఆందోళనలకు సంబంధించి నాయకత్వ బాధ్యతలను చేపట్టనుందని ఆయన వివరించారు.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 30, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.